# కళ ఎందుకు?



రంగనాయకమ్మ

# కళ ఎందుకు ?

## రంగనాయకమ్మ

స్వీట్‌హోమ్ పబ్లికేషన్స్
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీహిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

**కళ ఎందుకు ?**
( నవల )

పేజీలు : **175**
[ డెమ్మీ సైజులో ]
ధర : **45** రూ.లు

రచనా కాలం : 1967

'ఆంధ్రజ్యోతి' వారపత్రికలో,
సీరియల్‌గా వచ్చింది : 1968

పుస్తకంగా :
**1** వ, **2** వ ముద్రణలకు
తారీకులు దొరకలేదు.
**3** వ ముద్రణ : 1975
తర్వాత, పునర్ముద్రణలు లేవు.
**4** వ ముద్రణ : 2007 నవంబరు

ముఖచిత్రం : **బాపు**

కంపోజింగ్ & పేజ్ మేకప్ :
**ఎమ్. శారద**

ముద్రణ :
చరితా ఇంప్రెషన్స్
1-19-1126/బి,
ఆజామాబాదు ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 500 020.

ప్రతులకు:
అరుణా పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు
విజయవాడ - 520 002
(ఫోన్ : 0866-2431181)

రంగనాయకమ్మ అడ్రసు :
76, లేక్ సైడ్ కాలనీ
( దుర్గం చెరువు దగ్గిర )
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# ముందు మాట

## [ ఇది 2007 అక్టోబరు లో,
## 4 వ ముద్రణలో రాసినది ]

ఈ నవలని, 1967 లో రాశాను. ఇప్పటికి 40 ఏళ్ళ కిందట.

ఇది 1968 లో, 'ఆంధ్రజ్యోతి' వార పత్రికలో సీరియల్‌గా వచ్చాక, పుస్తకంగా కూడా వచ్చింది. **1** వ, **2** వ ముద్రణల పుస్తకాలు మా దగ్గిర లేకపోవడం వల్ల ఆ సంవత్సరాలు తెలియడం లేదు. అప్పుడు దీన్ని పుస్తకంగా ఏ ప్రచురణ సంస్థ ప్రచురించిందో, ఆ ముద్రణల్లో 'ముందు మాట' వుందో లేదో గుర్తు లేదు.

1975 లో, **3** వ ముద్రణ సమయంలో, ఈ పుస్తకాన్ని మళ్ళీ చదివి, కొన్ని చోట్ల అసంతృప్తి కలిగి, ఒక 'కొత్త ముందు మాట' రాశాను. అసలు రచనలో అప్పుడేమైనా మార్పులు చేశానో లేదో గుర్తు లేదు.

**3** వ ముద్రణ ప్రతులు అయిపోయాక, దాదాపు పాతిక సంవత్సరాల నించీ ఈ నవల, పునర్ముద్రణలు లేకుండానే వుండిపోయింది. ఇతర కొత్త పుస్తకాల పనుల వల్ల నాకు ఖాళీ లేక, దీని పునర్ముద్రణ గురించి శ్రద్ధ పట్ట లేదు.

ఇప్పుడు, నాలుగైదు సంవత్సరాల నించీ నా పుస్తకాలన్నిటినీ ఒక సారి పరిశీలించే వుద్దేశ్యంతో, వరసగా మళ్ళీ చదవడమూ, అవసరమైన చోట్ల సర్దుళ్ళూ

దిద్దుళ్ళూ చెయ్యడమూ చేస్తున్నాను. ఈ వరసలో ఇప్పటికి ఈ నవల పని వచ్చింది.

దీన్ని ఇప్పుడు మళ్ళీ చదివాను.

**3** వ ముద్రణ సమయంలో రాసిన కొత్త ముందు మాట తోనే సరిపెట్టకుండా, కథలో కూడా అక్కడక్కడా సంస్కరించాలనే అభిప్రాయం కలిగింది. ఆ పనే చేశాను ఇప్పుడు. ఈ మార్పుల గురించి ఈ నవలకు చివర్లో తెలుస్తుంది.

గత కొత్త ముందు మాటని కూడా చివర్లోకే మార్చాను.

ఈ నవలని, మొదట ( 1967 లో ) రాసిన ప్రకారమే తీసుకున్నా, కథా వస్తువులో లోపమేమీ లేదు. అందులో అభివృద్ధి నిరోధక అంశమేమీ లేదు. కాకపోతే, కొన్ని వర్ణనలూ, వ్యాఖ్యానాలూ, సంభాషణలూ, అసంతృప్తి కలిగించాయి. అలాంటి వాటి విషయంలో ఇప్పుడు జాగ్రత్త పడ్డాను — కథా వస్తువుకీ, పాత్రల స్వభావాలకూ తగిన పరిమితుల్లోనే. ఇప్పుడు చేసిన మార్పుల గురించీ, చెయ్యలేకపోయిన మార్పుల గురించీ, చివర్లో రాసిన ' చివరి మాట'లో తెలుస్తుంది.

ఇక, ఇప్పటి నించీ ఈ **4** వ ముద్రణలో వున్న ప్రకారమే ఈ నవల పునర్ముద్రణ అవుతూ వుంటుంది. ఇక ఇందులో ఎక్కడా మళ్ళీ మళ్ళీ మార్చడం లాంటి దేమీ చెయ్యను.

రంగనాయకమ్మ
23-10-2007

★

# కళ ఎందుకు?

థియేటర్ ప్రేక్షకులతో కిక్కిరిసి కోలాహలంగా వుంది. బంగారు రంగు జల తారు అంచు తెర, రంగ స్థలానికి నిండుగా కప్పి వుంది. మృదంగం-వయొలిన్- వీణా వాద్యాల శృతులు తెర లోంచి ప్రేక్ష కుల్ని వూరిస్తున్నాయి. భరత నాట్య ప్రదర్శన కోసం ప్రేక్షకులంతా కాంక్షా హృదయాలతో నిరీక్షిస్తూ కూర్చుని ఉన్నారు.

ఒక్క సారి మృదంగం తదికిట శబ్దా లతో ప్రేక్షకుల్ని హుషారు చేసింది. వయొ లిన్ సుతారంగా రాగాలాపన అందుకొంది. వీణ మధురంగా ఝుంకారం సాగించింది. తాళాలు ఖణ్ ఖణేలుమంటూ కదలాడు తోంటే తెర రెండుగా చీలి పక్కలకు తప్పు కొంది.

రంగ స్థలానికి వెనుక ఎత్తుగా తాండవ నాట్యం చేస్తోన్న నటరాజ విగ్రహం అమర్చి వుంది. నటరాజు పాదాల చెంత ఇద్దరు నర్తకీమణులు, ముగ్ధ మనోహర లావణ్య వతులు - అంజలులు పట్టి నిలబడి వున్నారు.

తెల్లని పరికిణీలు! తెల్ల తెల్లని పావ డాలు! జరీ అంచుల పిరుదు వందనాలు! మొలలకు దిగువగా జారవిడచిన వీవన కుచ్చెళ్ళు! పిరుదుల క్రిందికి వ్రేలాడుతున్న వాలు జడలు! వాటి చివర నల్లని పట్టు బంతులు! శరీరాల నిండా ఆభరణాలు! ఆకర్షణీయమైన అంగ సౌష్టవాలతో - అలంకారాలతో, మనోహరమైన రూప లావణ్యాలతో - సౌందర్యరాశులై గోచరిస్తు న్నా రా నాట్యకత్తెలు.

క్షీర సాగరం లోని లక్ష్మీదేవిలా మెరిసి పోతోంది పద్మిని. దర్పణం లోని ప్రతి రూపంగా ప్రకాశిస్తోంది మోహిని. గురువు రామశాస్త్రి నృత్య వేదికకు కుడి వైపున నిలబడి చేతుల్లో తాళాలు మోయిస్తూ పాడడం ప్రారంభించాడు.

"తా తై తై తా  
తా తై తై తా  
తత్తైయ్య తక! తకదిక్ తక!  
తరికిట తక! థళంగ్ తక!"

శిలా ప్రతిమలలో జీవం వచ్చినట్లు నాట్యకత్తెలలో చైతన్యం కలిగింది. సమ భంగిమలో వుండి, తామర తూళ్ళ వంటి హస్తాలు ముందుకు చాచి, పతాక ముద్రలు చూపుతూ అలరింపు నాట్యం ప్రారంభిం చారు.

శిరస్సుల పైన హస్తాలు జోడించారు - దైవానికి. ముఖ పద్మాలకు ముందుగా ముకుళించారు - గురువు గారికి, హృద యాలకు ఎదురుగా నమస్కరించారు - సభాసదులకు. అటుపైన గురువు గారి పాటకూ, రాగ తాళ లయలకూ సరిపడే విధంగా, శిరస్సు, కంఠాలు, కన్నులు కది లిస్తూ, పద్మాల వంటి పాదాలతో శబ్దాలు పలికిస్తూ, తన్మయత్వంతో అభినయించ సాగారు. దైవాలంకరణా, రంగ పూజా అభినయించి అలరింపు ఆడి ముగించే సరికి, ఓంకార నాదంతో ప్రతిధ్వనించిన ఆ సంగీతానికి సభాసదుల అంతరంగాలు భక్తి భావాలతో పునీత మయ్యాయి. ప్రేక్షకుల చిరునవ్వులు చంద్ర కిరణాలై సోకగా నర్తకినుల ముఖాలు కలువలై

వికసించాయి. గురువు, తాళాలు కదిలిస్తూ శ్రావ్యమైన స్వరంతో — జతి స్వరం పాడడం ప్రారంభించగానే నాట్యకత్తెలు ఉత్సాహంతో నాట్యం సాగించారు. జతి స్వరాలను పాదాలతో స్పష్టంగా పలికిస్తున్న కౌశల్యానికి, సంగీత మాధుర్యానికి, ప్రేక్షకులు సమ్మోహితులై ఝల్లు ఝల్లు మనే హృదయాలతో చూడసాగారు.

తదుపరి శబ్ద నృత్యం సాగింది.

" బాల గోపాల పాలయమాం,
భక్త వత్సల కృపాజలధేదాం...."

అంటూ భైరవి రాగంతో కీర్తన ఎత్తుకున్నాడు గురువు. సమయోచిత హస్త ముద్రలతో - కీర్తనలోని పదాలకు వివిధార్థాలు గోచరించే విధంగా అభినయం సాగింది. బాల గోపాలుణ్ణి - చిన్నారి కృష్ణుణ్ణి, అనేక రూపాలతో దర్శించి ముగ్ధులయ్యారు ప్రేక్షకులు.

విరామం కోసం తెర పడింది.

వయొలిన్ సున్నితంగా మోహన రాగాలాపన సాగిస్తోంటే ప్రేక్షకులు రస హృదయాలతో ఉత్తేజితులై వింటూ కూర్చున్నారు తెర లేచే వరకూ.

మృదంగపు దరువులూ - వీణ ఝుంకారాలూ - గజ్జెల ఘల్లు ఘల్లుల మధ్య తాళాలు మోగిస్తూ, గురువు, శంకరాభరణ రాగంతో,

"వనజాక్షిరో! వాని సరసకు
రమ్మనె...."

అంటూ పద వర్ణం ఎత్తుకున్నాడు. పద్మిని ఒక్కతే వేదిక మీద నిలబడి నృత్యాభినయం సాగించింది.

" ఈ మారుని వెత నే
సయింప తరమ?
దురుసుగ అరవిరి శరములు
గురియగ నా తరమ?
ఈ మలయ మారుతము....
చిలుకలు కల కల...."

అనుకున్న సమయానికి సంకేత స్థలానికి ప్రియుడు రానందున విరహ తాపానికి ఓర్వలేని ప్రౌఢ, విరహోత్కంఠితయై చింతిస్తోంది.

ప్రియుడు సరసన లేని అదను చూసుకొని కొంటె విలుకాడు ప్రేయసి మీదకు వాడి వాడి పూల బాణాలు గుప్పిస్తున్నాడు. చల్లని పిల్ల గాలులు మెల్ల మెల్లగా వీస్తున్నాయి. వాటికి తోడై చిలుకల జంటలు కల కలా రావాలతో మతి పోగొడుతున్నాయి. మనోహరమైన ప్రకృతి చేత అతిగా వేదన పడుతోన్న ఆ నాయిక,

" ఏలనే ఇటుల చలము నాపై
తెలుప మనవె!
ఏమి నేరమును నే చేసినా
ననుచు
ఇంత పంతము సాధించినట్టాయె!"

అంటూ దీనంగా చెలి కత్తెకు చెప్పుకుంటోంది. వెనుక పాట పాడుతోన్న గురువే చెలి కత్తెగా తోడ్పడుతున్నాడు. తన బాధనంతా వెల్లడించి పంతం పట్టిన ప్రియుణ్ణి వెంటబెట్టుకు రమ్మని నాయిక జాలిగా వేడుకుంటోంది.

" ఇంక నాపై దయ వచ్చి న
న్నేలితే
పచ్చవిల్కాడెట్లు వచ్చునే చెలియ?"

అంటూ కొండంత ఆశా భావం వెల్లడిస్తోంది.

నాయికతో పాటు ప్రేక్షకులు కూడా - వాడిగా తగులుతున్న పూల బాణాల్ని, చల్ల చల్లగా సోకుతోన్న మలయ మారుతాన్ని, కర్ణ మధురంగా వినవస్తున్న చిలుకల

పలుకుల్ని అనుభవిస్తూ, చిత్రమైన తన్మ యత్వానికి లోనయ్యారు. నాయిక మన స్సులో రేకెత్తుతోన్న విరహాన్ని, ప్రియుడి పట్ల గల అనురాగాన్ని, హస్త ముద్రలతో ఆంగి కాభినయంతో విరహోత్కంఠితను సాంగో పాంగంగా పోషించి, ప్రేక్షకుల్ని తన్మయుల్ని చేసింది పద్మిని.

ఆమె విరహ వ్యధను చూసి కలవరపడ్డ ప్రేక్షకులు, చివరి కామె ఆశాభావాన్ని గ్రహించి కుదుటపడ్డారు.

ఉత్సాహంతో ఉరకలు వేస్తూన్న ప్రేక్ష కుల మధ్య కూర్చుని నర్తకి పద్మినిని తదే కంగా చూస్తున్నాడు ఒక యువకుడు - గోపాల్. అతని మొహంలో కించిత్తు అసం తృప్తి చిందులాడింది. అందరిలా తాను కూడా ఉత్సాహం తెచ్చుకుని నాట్య వేదిక మీదకు దృష్టి సారించాడు.

పద్మిని కృష్ణుడు గానూ, మోహిని గోపిక గానూ, రంగ స్థలం మీదికి వచ్చారు. ఆనంద భైరవి రాగంలో గురువు పాడడం ప్రారంభించాడు.

"మధురా నగరిలో
చల్లనమ్మ బోదు
దారి విడువుము కృష్ణా! కృష్ణా!"

గోప స్త్రీ, మధురా నగరికి చల్ల కడవ తీసుకుపోతున్నది. కొంటె కృష్ణుడు గోపికకు దారిలో అడ్డు నిలిచాడు. గోపిక దారి ఇమ్మని బ్రతిమిలాడుతోంది. పెంకి కృష్ణుడు వినలేదు సరి కదా, కొంగు పట్టుకున్నాడు. కృష్ణుడి పంతం గోపికకు తెలియనిది కాదు. ఏదో వాగ్దానం చేస్తే గాని వదిలి వెళ్ళడు. అందుకని,

"మాపటి వేళకు తప్పక వచ్చెద
పట్టకు కొంగు గట్టి గాను కృష్ణా!"

అంటూ కోపం నటిస్తూ కొంగు లాక్కుంది. చిలిపి కృష్ణుడు సరాగాలకు దిగాడు, కొంగు వదలి గోపిక చేతినే పట్టుకున్నాడు.

గోపిక సిగ్గుతో చితికిపోయింది. కోపంతో ఉడికిపోయింది. ఎవరైనా చూస్తారన్న భయంతో సతమతమైపోయింది. అన్ని భావాలూ మేళవించి,

"కొసరి కొసరి నాతో
సరసము లాడకు
రాజ మార్గమిది కృష్ణా!"

అంటూ బ్రతిమి లాడుకుంటూనే కోపంగా చెయ్యి విదిలించుకొంది.

"మధురానగరిలో
చల్లనమ్మబోదు" — అంటూ

హొయలు ఒలకబోస్తూ వెళ్ళి పోయింది.

గోపికా కృష్ణుల ప్రణయ కలహాన్ని చూసి ధన్యులైన ప్రేక్షకులు ఒకరి మొహాలు ఒకరు చూసుకొని చిరునవ్వులు నవ్వుకున్నారు.

గోపాల్ మొహంలో రేకెత్తిన అసంతృప్తి, మరి కొంత స్ఫుటంగా ముద్ర పడింది.

తర్వాత, మోహిని ప్రత్యేకాభినయంగా 'కస్తూరీ తిలకం' శ్లోకాన్ని అభినయిం చింది. గురువు కంఠ స్వరం సుశ్రావ్యమై, గంభీరమై, నృత్య మందిర మంతా మార్మో గింది.

"కస్తూరీ తిలకం
లలాట ఫలకే
వక్ష స్థలే కౌస్తుభం
నాసాగ్రే నవ మౌక్తికం
కర తలే వేణుం
కరే కంకణం
సర్వాంగే హరి
చందనంచ కలయన్
కంఠేచ ముక్తావళిం

గోపస్త్రీ పరివేష్టితో
విజయతే గోపాల చూడామణీ!"

నర్తకి ఎట్టెదుట సాక్షాత్తూ శ్రీ కృష్ణ భగవానుడే నిల్చి ఉన్నట్టుగా తోచింది ప్రేక్షకులకు. ప్రశాంతమైన ఫాల భాగాన కస్తూరి తిలకం ధరించి, వక్ష స్థలం మీద కౌస్తుభ మణితో - నాసిక చివర సరి కొత్త ముత్యంతో - అర చేతిలో వేణువు పట్టి - చేతులకు కంకణాలు ధరించి - శరీర మంతా మంచి గంధం పూతలతో - కంఠంలో ముత్యాల మాల అలంకరించు కుని - గోపికా స్త్రీల మధ్య విరాజిల్లుతోన్న శ్రీకృష్ణ భగవానుడు ప్రేక్షకు లందరికీ సాక్షాత్కరించాడు. భక్తి పారవశ్యంతో అందరూ సుదీర్ఘంగా నిట్టూర్చారు.

చిట్ట చివర నర్తకీమణులు ఇద్దరూ కలసి, " తిల్లాన" ఆడి ముగించారు.

" దీ తో నారె నాదిర ది ర నా
తత్తై త - తది గిణం తోం
తది గిణం తోం
తది గిణం తోం"

మృదంగం ముక్తాయింపు పల్కింది. వేదిక మీదకు తెర నిండుగా జారింది. కర తాళ ధ్వనులతో థియేటరు మార్మోగి పోయింది. మృదు మధుర స్వప్నం నుంచి మేల్కొన్నట్టు లేచారు ప్రేక్షకులు.

అలంకరణ గది సందడిగా వుంది. రంగ స్థలం మీద వాద్యాలన్నీ గది మధ్యకు చేరాయి. పద్మినీ, మోహినీ, అలంకారాలు విప్పదీసుకొంటూ అద్దం ముందు నించుని వున్నారు.

గురువు రామశాస్త్రి లోపలికి వచ్చాడు. ఆయన మొహం ప్రశాంతంగా వుంది - " చక్కగా చేశారు మీ రిద్దరూ. మోహిని ఆఖరి శ్లోకం అద్భుతంగా చేసింది" అన్నాడు సంతృప్తి ప్రకటిస్తూ.

" అంతా మీ అభిమానమే మాష్టారూ!" అంది పద్మిని వినయంగా.

మోహిని మాత్రం అసంతృప్తి వెల్లడిం చింది - " ఏళ్ళ తరబడీ కొత్త వాళ్ళ లాగా చిన్న చిన్న ఐటమ్సే చేస్తున్నాం. ఇంకా పెద్ద వాళ్ళమై అందరి లోనూ బాగా పేరు తెచ్చు కునేది ఎప్పుడు మాష్టారూ?"

" బావుందమ్మా! ఇదేం కంగారుపడి నేర్చేసుకునే విద్య అనుకున్నావా? ఒక్కో మెట్టూ ఎక్కి పైకి వెళ్ళాలి గానీ, ఒక్క సారే మేడ మీదికి ఎగరటం సాధ్యం అవు తుందా? సహనం వుండాలి."

మాష్టారి మందలింపుతో మోహిని తల దించుకుని నించుంది.

" నువ్వు చెప్పమ్మా పద్మినీ! ఇవ్వాళ ప్రోగ్రాం ఎంత రక్తి కట్టిందో గ్రహించలేదా? ప్రేక్షకులంతా ఎంతో రస హృదయాలతో చూసి సంతోషించారు. మీ ఇద్దర్నీ ఎంతో మెచ్చుకుంటున్నట్టు కన్పించారు" అంటూ రామశాస్త్రి పెద్ద శిష్యురాల్ని సంజాయిషీ అడిగాడు.

" మీ రేమీ అనుకోకండి మాష్టారూ! అదంతా మోహినికి కూడా తెలుసు. తొందర తొందరగా నాట్యం అంతా నేర్చు కోవాలనే కోరిక తప్ప మరేం లేదు."

" అవునమ్మా! మీ రిద్దరూ పేరు ప్రఖ్యాతులు ఆర్జిస్తే ఆ గొప్ప నాది కాదా? నా శక్తి కొద్దీ మీకు నేర్చుతున్నాను. మోహిని అంత చిన్న బుచ్చుకోవడం బావుందా చెప్పు?"

మోహినికి మాష్టార్ని చూస్తోంటే చాలా జాలేసింది - " అది కాదు మాష్టారూ! ఈ మధ్య నాలుగైదు ప్రోగ్రామ్సు నుంచీ ఒకే ఐటమ్ చేస్తున్నాం. అందుకని నే నలా అన్నాను. నాకేం కోపం రాలేదండీ!"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=943**

* * *

**Read other books of Ranganayakamma @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=181**